STU

# STUAP

రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్
The State Teachers' Union, Andhra Pradesh
H.No. : 14-13-11, S.T.U. Bhavan, Kutumba Rao Street, Hanuman Peta, Vijayawada - 3, Ph : 0866 - 2578959

## పురుష /పురుష (Un-Married/Widower/Divorcee) ఉద్యోగులకు 15 రోజులు పితృత్వ సెలవు (పెటర్నటీ లీవు)

**G.O.Ms.No. 231 Finance Department Dated: 16-09-2005**
**Memo No.20129-C/454/FR.I/2010, Dt.21-07-2010**
**Memo No.1082740/4/HR.IV-FR&LR/2020 Dt.02-05-2020**
**G.O.Ms.No. 33 (HR-IV-FR&LR) Finance Department Dated: 08-03-2022**

8 వ పి.ఆర్.సి. ప్రతిపాదనలు అనుగుణంగా పురుష ఉద్యోగులు వారి భార్య డెలివరీ తదుపరి వీరి సంరక్షణ నిమిత్తంగా జీవించియున్న ఇద్దరు పిల్లలు లోపు మాత్రమే గల నిబంధనను అనుసరించి 15 రోజులు పితృత్వ సెలవులను వినియోగించుకొను అవకాశము కల్పిస్తూ **G.O.Ms.No.231 Fin. Deptt. Dt: 16-09-2005** ప్రకారంగా ఉత్తర్వులు జారీచేయడమైనది.

**Memo No.20129-C/454/FR.I/2010, Dt.21-07-2010** ప్రకారంగా ఈ సెలవులను వీరి భార్య డెలివరీకి 15 రోజులు ముందు గాని లేక డెలివరీ తదుపరి 6 నెలలలోపు వినియోగించుకొను సౌలభ్యాన్ని కల్పించడమైనది.

**Memo No.1082740/4/HR.IV-FR&LR/2020 Dt.02-05-2020** ప్రకారంగా ఈ సెలవులను ఇతర సెలవులతో కలుపుకొని అనగా సి.యల్స్ & స్పెషల్ సి.యల్స్ కాకుండా వినియోగించుకొనవచ్చు.

11 వ పి.ఆర్.సి. ప్రతిపాదనలు అనుగుణంగా ఒక సంవత్సరము లోపు వయస్సు కలిగిన బేబిని దత్తత తీసుకొన్న సందర్భంలో పురుష ఉద్యోగులకు (Un-Married/Widower/Divorcee) కూడా 15 రోజులు పితృత్వ సెలవులను దత్తత తీసుకొనిన 6 నెలల లోపు మాత్రమే వినియోగించుకొను అవకాశమును కల్పిస్తూ **G.O.Ms.No. 33 (HR-IV-FR&LR) Fin. Deptt Dt: 08-03-2022** ప్రకారంగా ఉత్తర్వులు జారీచేయడమైనది.

## అంగవైకల్యం గల (ORTHOPEDICALLY CHALLENGED) ఉద్యోగులకు 7 రోజులు స్పెషల్ క్యాజువల్ సెలవు

**G.O.Ms.No. 33 (HR-IV-FR&LR) Finance Department Dated: 08-03-2022**

11 వ పి.ఆర్.సి. ప్రతిపాదనలు అనుగుణంగా అంగవైకల్యం కలిగిన ఉద్యోగులు వారికి అవసరమైనటువంటి (**CHANGE OF PROSTHETIC AIDS**) కృత్రిమమైన పరికరములు మార్పు చేసుకొను నిమిత్తంగా ప్రతి క్యాలెండర్ సంవత్సర కాలములో 7 రోజులు స్పెషల్ క్యాజువల్ లీవులు వినియోగించుకొను అవకాశమును కల్పిస్తూ **G.O.Ms.No. 33 (HR-IV-FR&LR) Fin. Deptt Dt: 08-03-2022** ప్రకారంగా ఉత్తర్వులు జారీచేయడమైనది.

**డి.దేవరత్నం** 9949407437 MPZPHS BRAHMANAPALLI **షేక్ మహాహ్మద్‌రఫీ** 929079484 MPMPS(SRPT) PIDUGURALLA